జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ఆదివారం 18, జనవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

## లక్షా 90వేలు పలికిన క్షేత్రగిరి వెంకన్న లడ్డు

### వేలం పాటలో దక్కించుకున్న మాలోత్ పాండ్యరాజు



మేడ్చల్, జనవరి 17 (ప్రజాజ్యోతి): ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధి ఘనపూర్ గుట్టపై ఉన్నటువంటి క్షేత్రగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన వార్షిక జాతర మహెూత్సవం ఘనంగా ముగిసింది. ఈ మహెూత్సవాల సందర్భంగా పూజలందుకున్న లడ్డును శుక్రవారం కనుమ పండుగ జాతర ముగింపు సందర్భంగా వేలంపాట నిర్వహించారు. వేలంపాటలో రాజబొల్లారం తాండకు చెందిన మాలోత్ పాండ్యరాజు,

వివరాలు 3లో..




# మట్టి మాఫియా

- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మట్టి మాఫియా
- మహేశ్వరంలో అక్రమంగా మట్టి మాఫియా ఆగడాలు
- ఇంత జరుగుతున్న పట్టించుకోని మహేశ్వరం రెవెన్యూ అధికారులు
- తక్షణమే మట్టి మాఫియా పై చర్యలు చేపట్టాలని గ్రామస్తులు ఆందోళన
- మహేశ్వరం నాగారంలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా



మహేశ్వరం, జనవరి 17,(ప్రజా జ్యోతి) మహేశ్వరంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మట్టి మాఫియా మహేశ్వరంలో రాత్రి అక్రమంగా మట్టిని తరలిస్తూ మహేశ్వరం మండలం ఉప్పుగడ్డ తండా గ్రామంలో మట్టి లారీలు విద్యుత్ స్తంభానికి ఢీకొట్టడంతో పక్కనే ఉన్న ఇంటి పై విద్యుత్ తీగలు పడ్డాయి భారీ ప్రమాదం తప్పింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు కానీ అక్కడున్న గ్రామ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. బయట ప్రజలుంటే పెద్ద ప్రమాదం జరిగేదని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. మట్టి మాఫియా రెచ్చిపోతున్న స్థానిక పోలీసులు కానీ రెవెన్యూ అధికారులు కానీ పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు

వివరాలు 2లో..

## రూ.5 కోట్లతో ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల ప్రారంభం

పరిగి, జనవరి 16 (ప్రజా జ్యోతి): పరిగి మున్సిపాలిటీ పరిధిలోని తుంకుల్ గడ్డలో రూ. 5 కోట్ల వ్యయంతో నిర్మించిన ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల భవనాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీఆర్ఆర్ మాట్లాడుతూ, గిరిజన బాలికలకు

వివరాలు 8లో..



## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

- అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జ్ బృంగి శ్రీనివాసులు
- చైతన్య కళాశాల విద్యార్థులు చైతన్యంతో ముందుకు సాగాలి
- చేవెళ్ల డిటెక్టివ్ సిఐ ఉపేందర్
- ఘనంగా శ్రీ చైతన్య జూనియర్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం

వివరాలు 3లో..



## మున్సిపల్ రిజర్వేషన్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహణ

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ ప్రతినిధి, జనవరి 17 (ప్రజా జ్యోతి):జిల్లాలో మున్సిపల్ రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా, 2011 జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల కేటాయింపు చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో

వివరాలు 7లో..

# బరితెగించిన మట్టి మాఫియా

- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మట్టి మాఫియా
- మహేశ్వరంలో అక్రమంగా మట్టి మాఫియా ఆగడాలు
- ఇంత జరుగుతున్న పట్టించుకోని మహేశ్వరం రెవెన్యూ అధికారులు
- తక్షణమే మట్టి మాఫియా పై చర్యలు చేపట్టాలని గ్రామస్తులు ఆందోళన
- మహేశ్వరం నాగారంలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా







**మహేశ్వరం, జనవరి 17,(ప్రజా జ్యోతి)** మహేశ్వరంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మట్టి మాఫియా మహేశ్వరంలో రాత్రి అక్రమంగా మట్టిని తరలిస్తూ మహేశ్వరం మండలం ఉప్పుగడ్డ తండా గ్రామంలో మట్టి లారీలు విద్యుత్ స్తంభానికి ఢీకొట్టడంతో పక్కనే ఉన్న ఇంటి పై విద్యుత్ తీగలు పడ్డాయి భారీ ప్రమాదం తప్పింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు కానీ అక్కడున్న గ్రామ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. బయట ప్రజలుంటే పెద్ద ప్రమాదం జరిగేదని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. మట్టి మాఫియా రెచ్చిపోతున్న స్థానిక పోలీసులు కానీ రెవెన్యూ అధికారులు కానీ పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. కె.వి తండాలో సీలింగ్ ల్యాండ్ గవర్నమెంట్ భూమిలో మట్టితో దందా రంగారెడ్డి జిల్లా మహేశ్వర మండలం కేబి తండా విలేజ్లో మట్టి మాఫియాకు కేబి తండాలో ఉన్న 16 కెవి వైర్లు తెగి కింద పడడం జరిగింది. గతంలో ఎమ్మార్వో ఎన్నిసార్లు మట్టి మాఫియా గురించి చెప్పిన పట్టించుకోలేదని పట్టించుకోలేదని స్థానిక ప్రజలు వాపోయారు. వెంటనే మట్టి మాఫియా పై చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరారు. ప్రమాదం జరుగుతే ఎవరు బాధ్యత వహిస్తారని ఎందుకు అధికారులు నాయకులు పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా ప్రభుత్వ భూములు మట్టిని తరలిస్తున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రజలు ప్రశ్నించారు. మహేశ్వరం, నాగారం గ్రామంలో కూడా అక్రమంగా మట్టి మాఫియా ఆగడాలు జరుగుతున్నాయని వెంటనే అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# బెజవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్న చిర్రా రవీందర్ యాదవ్

- వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో భారాస విజయం సాధించాలని అమ్మవారికి మొక్కులు
- కేసీఆర్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి.. కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు
- విశ్వనగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దిన ఘనత కేటీఆర్ దే
- శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్నీ డివిజన్ లను గెలిపించుకుంటాం
- భారాస సీనియర్ నేత, శేరిలింగంపల్లి యువ నాయకులు, చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి





**శేరిలింగంపల్లి,జనవరి 17 (ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలోని ఇంద్రకీలాద్రి కనుక దుర్గమ్మ అమ్మవారిని భారాస రాష్ట్ర నాయకులు, శేరిలింగంపల్లి యువ నేత చిర్రా రవీందర్ యాదవ్ దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రి దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ కు అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో భారాస ఘన విజయం సాధించాలని బెజవాడ కనుక దుర్గమ్మను మొక్కున్నట్లుగా చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో అత్యధిక స్థానాలను గెలుచుకుంటాము అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి ఆగిపోయిందన్నారు. కాంగ్రెస్ నేతలకు రాష్ట్రాన్ని దోచుకోవడంలో ఉన్న ఆసక్తి అభివృద్ధి చేయడంలో లేదన్నారు. సీఎంగా కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్నింట్లో అగ్రపథంలో నిలిచిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని తేవడమే కాకుండా అభివృద్ధి చేసి చూపించిన ఘనత కేసీఆర్ కే దక్కిందని కొనియాడారు. మున్సిపల్, ఐటీ శాఖల మంత్రిగా నాడు కేటీఆర్ హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరాల సరసన నిలబెట్టారన్నారు. దాన్ని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కాపాడటంలో విఫలం అయ్యిందన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా కేటీఆర్ మార్చారు అన్నారు. సీఎం రేవంత్ పాలనలో కనీసం ఒక్క ఫ్లైఓవర్ కట్టిన పాపన పోలేదన్నారు. హైదరాబాద్ ఖ్యాతిని దిగజార్చారు అని కాంగ్రెస్ సర్కార్ పై చిర్రా రవీందర్ యాదవ్ విమర్శలు చేశారు. గ్రేటర్ లో బీఆర్ఎస్ పార్టీకి తిరుగులేదు అన్నారు. శేరిలింగంపల్లిలోని అన్నీ డివిజన్ లను గెలిపించుకుంటామని చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణంకై విరాళం అందజేత



**తలకొండపల్లి జనవరి17 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని శివాజీ పరివార్ ఆధ్వర్యంలో నిర్మించబోతున్నారు. ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణం కోసం శనివారం కాల్వ మధుసూదన్ రెడ్డి రూ. 10వేల రూపాయలు విరాళంగా సర్పంచ్ జీనుకుంట్ల చంద్ర శేఖర్‌కు నాయకులతో కలిసి అందించారుఅబశ్రీశ్రీ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ హైందవ జాగృతికి, భారతీయుల హిందూ సంరక్షణకు ఎంతో కృషి చేశారన్నారు. గెరిల్లా యుద్ధాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అలాంటి మహానుభావుని విగ్రహం గట్టు ఇప్పలపల్లిలో నిర్మించడం శుభప్రదమైన విషయం అన్నారు. సమాజమంతా ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్, ఉప సర్పంచ్ అనిత విజయ్, దుబ్బ మల్లేష్, మండల మల్లేష్, జీనుకుంట్ల భాస్కర్, రాఘవేందర్, రాజ్ కుమార్, ఇదమయ్య, మల్లయ్య, జంగయ్య, లక్ష్మణరావు, అరుణ్, ప్రవీణ్, సాయిరాం, నిరంజన్, నరేష్, ఇంగిరాజు, నాగేష్, శేఖర్, భరత్, పవన్ మరియు శివాజీ పరివార్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# అల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ ఫలితాల్లో సత్తా చాటిన బొబ్బ నవతారెడ్డి




**శేరిలింగంపల్లి,జనవరి 17 (ప్రజాజ్యోతి):** చందానగర్ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ ఫలితాల్లో బొబ్బ నవతారెడ్డి ఉత్తీర్ణత సాధించి తన సత్తా చాటారు. న్యాయవాద వృత్తిలో శాశ్వత ప్రాక్టీస్ కోసం అత్యంత కీలకమైన ఈ పరీక్షలో విజయం సాధించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నవతారెడ్డి మాట్లాడుతూ...హక్కు ఉన్నచోట పరిస్కారం ఉంటుంది. సత్యమేవ జయతే అనే న్యాయ సూత్రాన్ని నమ్ముకున్నానని, ఇదే స్ఫూర్తితో న్యాయసేవలో ముందుకు సాగుతానని తెలిపారు. ఈ పరీక్షలో విజయం సాధించినందుకు గాను వారి తండ్రి బొబ్బ విజయ్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, స్నేహితులు, తోటి న్యాయవాదులు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

# శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ముద్దం నరసింహ యాదవ్ బృందం



**బోయిన్‌పల్లి, జనవరి 17.(ప్రజా జ్యోతి):** శ్రీశైల మల్లికార్జున భ్రమరాంబిక ఆలయంలో ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ స్వామివారిని శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున స్వామి, భ్రమరాంబిక అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌తో పాటు సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, మోహన్ శర్మ, బుర్రి యాదగిరి మల్లేష్ యాదవ్ (రాజు), మన్నె వెంకటేష్ యాదవ్ కూడా స్వామివారి దర్శనం చేసుకున్నారు.

# లక్షా 90వేలు పలికిన క్షేత్రగిరి వెంకన్న లడ్డు

### వేలం పాటలో దక్కించుకున్న మాలోత్ పాండ్యరాజు



**మేడ్చల్, జనవరి 17 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధి ఘనపూర్ గుట్టపై ఉన్నటువంటి క్షేత్రగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన వార్షిక జాతర మహోత్సవం ఘనంగా ముగిసింది. ఈ మహోత్సవాల సందర్భంగా పూజలందుకున్న లడ్డును శుక్రవారం కనుమ పండుగ జాతర ముగింపు సందర్భంగా వేలంపాట నిర్వహించారు. వేలంపాటలో రాజబొల్లారం తాండకు చెందిన మాలోత్ పాండ్యరాజు, గోగులోత్‌చందర్ లు కలసి రూ. 1లక్ష 90 వేలకు లడ్డును దక్కించుకున్నారు. శనివారం ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ పండితులు వారికి లడ్డు ప్రసాదాన్ని అందజేసి కాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత వారం రోజులుగా ప్రత్యేక పూజలు అందుకున్నలడ్డును దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాజబొల్లారం తాండతో పాటు ఎల్లంపేట మున్సిపాలిటీ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.

# గుడిజాగని కాపాడండి సార్

### ఎమ్మార్వోకు వినతిపత్రం ఇస్తున్న రేగడి దోస్వాడ గ్రామస్తులు



**షాబాద్ జనవరి 17(ప్రజా జ్యోతి)** షాబాద్ మండల కేంద్రంలోని రేగడి దోస్వాడ గ్రామంలో ఈరోజు షాబాద్ ఎమ్మార్వో బీరప్ప గుడి గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది మా రేగడిదోస్వాడ గ్రామంలో సర్వేనెంబర్ 102 లో మాకు బీరప్ప గుడిసంబంధించిన 5 ఎకరాల భూమి ఉన్నది ఆ భూమి ఇప్పుడు గవర్నమెంట్ తీసుకుంటుంది కాబట్టి మా గుడి జాగా మాకే ఉండాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మా ఊరి పెద్దమనుషులు కురుమ సంఘం ప్రెసిడెంట్ గడిల జంగయ్య ప్రధాన కార్యదర్శి దోసాడ పాపయ్య గ్రామ పెద్దలు గ్రామ సర్పంచ్ పీసరి పావని రమణారెడ్డి మాజీ ఉపసర్పంచ్ గుండాల శ్రీనివాస్ కందాల సుదర్శన్ నారాయణ కురువ బుగరాల్లో కురువ అంజయ్య గదిల శీను గడిల బుగ్గయ్య శ్రీశైలం తదితరులు

# భద్రత పరిశుభ్రత దిశగా సైబరాబాద్ పోలీస్



**శేరిలింగంపల్లి,జనవరి 17 (ప్రజాజ్యోతి):** ప్రజలకు సురక్షితమైన, పరిశుభ్రమైన పోలీస్ స్టేషన్ వాతావరణాన్ని కల్పించాలనే లక్ష్యంతో సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌లలోని సిబ్బంది స్వచ్ఛందంగా ఈరోజు పచ్చదనం – పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లలోని వాహనాలు, కోర్టు కేసులకు సంబంధించిన పాత వాహనాలు, అబాండెడ్ వాహనాలను సమగ్రంగా గుర్తించి వాటిని వేరు చేసి ప్రత్యేకంగా కేటాయించిన స్థలాల్లో క్రమబద్ధంగా నిలిపారు. అలాగే రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండేలా తగిన చర్యలు తీసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లతో పాటు పరిసర ప్రాంతాలు శుభ్రం చేసి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

- అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జ్ బృంగి శ్రీనివాసులు
- చైతన్య కళాశాల విద్యార్థులు చైతన్యంతో ముందుకు సాగాలి
- చేవెళ్ల డిటెక్టివ్ సిఐ ఉపేందర్
- ఘనంగా శ్రీ చైతన్య జూనియర్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం





**చేవెళ్ల జనవరి 17(ప్రజా జ్యోతి):** విద్యార్థులు విజయం సాధించాలంటే ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని, జీవితంలో ఒక గమ్యం ఏర్పాటు చేసుకోవాలని అడిషనల్ రంగారెడ్డి జిల్లా సెషన్ జడ్జ్ బృంగి శ్రీనివాసులు అన్నారు. చేవెళ్ళ మున్సిపల్ పరిధిలోని కేజీఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం శ్రీ చైతన్య జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా అడిషనల్ సెషన్ జడ్జ్ బృంగి శ్రీనివాసులు, చేవెళ్ల డిటెక్టివ్ సీఐ ఉపేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ సెషన్ జడ్జ్ బృంగి శ్రీనివాసులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్య ద్వారానే ఏదైనా సాధ్యమవుతుందని, నేటి తరంలో చదువు లేకుండా ఏమీ సాధించలేమని అన్నారు. విద్యార్థులు చదువును ప్రేమతో చదవాలని, సమాజంలో జరుగుతున్న ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నిర్లక్ష్యం, చెడు సహవాసం, బద్ధకం వంటి అంశాలు విద్యార్థి జీవితాన్ని దెబ్బతీస్తాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా చేవెళ్ళ డిటెక్టివ్ సీఐ ఉపేందర్ మాట్లాడుతూ... తల్లిదండ్రులు తమ పిల్లలు డాక్టర్ లేదా పోలీస్ వంటి ఉన్నత స్థానాల్లో ఉండాలని ఆశపడతారని అన్నారు. ఏదైనా ఒక ప్రభుత్వ ఉద్యోగం సాధించి ఇంటికి చేరితే, కుటుంబ భవిష్యత్తును మార్చే శక్తి విద్యార్థుల్లో ఉందని చెప్పారు.





చైతన్య కళాశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. తరగతి గదిలో పక్కన ఉన్న విద్యార్థితో ఆరోగ్యకరమైన పోటీతో చదివితే మంచి మార్గాన్ని ఏర్పరుచుకోవచ్చని సూచించారు. చైతన్య విద్యార్థులు నిజమైన “చైతన్యం” కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు డి. శిరీష, బి. శిరీష, కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్, కరస్పాండెంట్ శ్రీకాంత్, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, శ్రీ రామ రఘుపతి రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులు, మహిళల భద్రతకు పెద్దపీట




**శేరిలింగంపల్లి,జనవరి 17 (ప్రజాజ్యోతి):** మహిళలు,చిన్నారుల భద్రత కోసం సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఈ వారం 10.01.2026 నుండి 16.01.2026 వరకు విస్తృత చర్యలు తీసుకున్నామని విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కరణం తెలిపారు. ఆపరేషన్ స్మైల్– లో భాగంగా సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో 50 జెజె చట్టం కేసులు నమోదు చేసి 226 మంది పిల్లలను, అంటే 220 మంది బాలురను 06 మంది బాలికలను విజయవంతంగా రక్షించగలిగారు. సైబరాబాద్ షీ టీం బృందాలు ఈ వారంలో మొత్తం 139 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా,బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర ప్రవర్తనకు పాల్పడిన 29 మందిని రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిలో 28 పెట్టి కేసులు నమోదు కాగా,మిగిలిన వారికి కౌన్సెలింగ్ చేశారు. అదేవిధంగా,మహిళల నుండి అందిన 19 ఫిర్యాదులను షీ టీం బృందాలు స్వీకరించాయన్నారు. భార్యాభర్తల మధ్య తలెత్తిన కుటుంబ సమస్యలను పరిష్కరించే దిశగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు /సీడిఈడబ్ల్యూ కేంద్రాలు కీలక పాత్ర పోషించాయన్నారు. ఈ కేంద్రాల ద్వారా 13 కుటుంబాలను తిరిగి కలిపి, వారి కుటుంబాల్లో వెలుగులను నింపారు. సైబరాబాద్ పరిధిలో వివిధ ప్రాంతాలలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీం బృందాలు మానవ అక్రమ రవాణా, బాలల అక్రమ రవాణా,బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మహిళలను వేధించడం, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, మహిళలను నిరంతరం వెంబడించడం, భిక్షాటన,సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, సైబర్ మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించామన్నారు. మొత్తం 2802 మంది ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. అలాగే మహిళల హెల్ప్ లైన్ 181,చైల్డ్ హెల్ప్ లైన్ 1098,డయల్ 100, సైబర్ సహాయం కోసం 1930 వంటి సేవల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించామన్నారు.




# తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

### సమావేశంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి

**షాబాద్ జనవరి 17 (ప్రజాజ్యోతి)** హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో శనివారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జి పట్లోల్ల కార్తీక్ రెడ్డి.



# రుద్రారంలో ముగిసిన క్రికెట్ ప్రీమియర్ లీగ్

**చిన్నోల శ్రీనివాస్ రెడ్డి' జట్టుకు ప్రథమ బహుమతి!**

**విజేతలకు బహుమతులు అందజేసిన విష్ణు సేన సమితి కన్వీనర్ గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి**

**షాబాద్ జనవరి 17 (ప్రజాజ్యోతి)** షాబాద్: షాబాద్ మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో సంక్రాంతి సంబరాల సందర్భంగా విష్ణు సేన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ అత్యంత ఉత్సాహంగా ముగిసింది. విష్ణు సేన సమితి కన్వీనర్, రుద్రారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ క్రీడా వేడుక యువతను విశేషంగా ఆకట్టుకుంది.విజేతల వివరాలు:హోరాహోరీగా సాగిన ఈ పోటీల్లో తుది విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతులు అందజేశారు:ప్రథమ విజేత: చిన్నోల శ్రీనివాస్ రెడ్డి జట్టు (బహుమతి: 10,000/- రూపాయలు) ద్వితీయ విజేత: కావలి పవన్ ముదిరాజ్ జట్టు (బహుమతి: 5,000/- రూపాయలు)క్రీడాకారులకు ప్రోత్సాహం:ఈ సందర్భంగా గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డిమాటాడుతూ...యువతలో క్రీడా స్ఫూర్తిని నింపడానికి, గ్రామస్థుల మధ్య ఐక్యతను పెంపొందించడానికి ఇటువంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. టోర్నమెంట్ ఆర్గనైజర్ కావాలి మాణిక్యం ఆధ్వర్యంలో ఈ పోటీలు దిగ్విజయంగా



పూర్తయ్యాయి.

**పాల్గొన్న ముఖ్య నేతలు:**

ఈ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండ స్వర్ణలత సతీష్ కుమార్, నాయకులు కావాలి రమేష్, బాలయ్య, జనార్ధన్, మల్లేష్, బీసీ సేన షాబాద్ మండల యువజన విభాగం అధ్యక్షుడు బండ అజయ్ కుమార్ రవి మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరిస్తేనే మన ప్రాణాలకు రక్షణ

**- మద్యం సేవించి వాహనం నడిపితే**
**జరిమానాలు జైలు శిక్షలు తప్పదు**
**- కొత్తగూడ ఎక్స్‌రోడ్డు వద్ద ప్రజలకు రోడ్డు భద్రతపై**
**అవగాహన నిర్వహించిన**
**- మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీ ఏ చంద్రశేఖర్**

**మహేశ్వరం, జనవరి 17,(ప్రజా జ్యోతి)** హెల్మెట్ ధరిస్తేనే మన ప్రాణాలకు రక్షణ లభిస్తుందని మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీ ఏ చంద్రశేఖర్ అన్నారు. ఎర్రివే అలివే కంపెయిన్ --2026లో భాగంగా కందుకూరు ఎస్ హెచ్ఓ ఆధ్వర్యంలో కొత్తగూడ ఎక్స్‌రోడ్డు వద్ద ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, శిక్షలు మరియు చట్టపరమైన చర్యలపై ప్రజలకు వివరించారు. మద్యం సేవించి వాహనం నడిపినట్లయితే జరిమానాలు, జైలు శిక్షలు, సామాజిక సేవ విధించే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. అలాగే హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించడం ఎంత ముఖ్యమో వివరించారు. మద్యం మత్తులో నిర్లక్ష్యంగా వాహనం నడపడం, తప్పు దారి (రాంగ్ రూట్)లో వెళ్లడం, ట్రాఫిక్ సిగ్నల్ జంప్ చేయడం, అధిక వేగంతో వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం వంటి చర్యల వల్ల జరిగే తీవ్ర పరిణామాలను ప్రజలకు వివరించారు. ఇలాంటి తప్పిదాలకు పాల్పడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు కావడం, జైలు శిక్ష




పడే అవకాశం ఉందని హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే, హత్యకు సమానంకాని కుల్పబుల్ హోమిసైడ్ కేసుగా నమోదు చేసి చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపిన వారు ప్రభుత్వ ఉద్యోగులైతే, కోర్టు శిక్షపడిన సందర్భంలో విధుల నుండి సస్పెండ్ చేయబడతారని స్పష్టం చేశారు. అదేవిధంగా సురక్షితంగా రోడ్డు దాటడం, లేన్ క్రమశిక్షణ పాటించడం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విజువల్ ఎయిడ్స్, పోస్టర్లు మరియు సాధ్యమైన చోట్ల ప్రత్యక్ష ప్రదర్శనలు ద్వారా ప్రజలకు సందేశం చేరవేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలు కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ మహేశ్వరం ఏ చంద్రశేఖర్ కందుకూరు ఎస్ ఐ సీతారాం, ట్రాఫిక్ ఎస్ఐ పాండు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 167వ వారం అన్నదానం

**పేదల ఆకలి తీర్చడం చాలా సంతోషం ఉందని**
**కొండ విజయ్ కుమార్ తెలిపారు**



**శేరిలింగంపల్లి. జనవరి 17 (ప్రజాజ్యోతి):** చందానగర్ హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 167వ అన్నదాన కార్యక్రమం శనివారం గంగారంలోని హోప్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో హోప్ సభ్యులతో పాటు చైర్మన్ కొండ విజయ్ కుమార్ పాల్గొని ప్రజలకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ వారం అన్నదాన కార్యక్రమానికి సుమారు 2455మంది పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా హోప్ చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ...తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహిస్తున్నామన్నారు. ఆకలితో ఉన్నవారికి కడుపునిండా అన్నం పెట్టి వారి ఆకలి తీర్చడలో తనకు ఎంతో సంతృప్తినిస్తుంది అని అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం నిరంతరం కొనసాగిస్తానాని హోప్ ఫౌండేషన్ చైర్మన్ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ సభ్యులు వి. విష్ణు, మారం ప్రసాద్, ఎ. శంకర్ ముదిరాజ్,ముత్యాల విజయ్ కుమార్, షర్ఫోద్దిన్, శ్రీను, ప్రకాష్, సంతోష్,శ్రీదత్తు తదితరులు పాల్గొన్నారు.



## ఎయిర్ ఇండియా పైలెట్గా ఎంపికైన షాబాద్ యువకుడు మండలం మరియాపూర్ గ్రామానికి చెందిన కొమ్మారెడ్డి సిరిల్ రెడ్డి



**షాబాద్ జనవరి 17 (ప్రజాజ్యోతి)** షాబాద్ మండల కేంద్రంలోని మరియపూర్ గ్రామానికి చెందిన కొమ్మారెడ్డి సిరిల్ రెడ్డి ఎయిర్ ఇండియా పైలట్ గా సెలెక్ట్ అయ్యారు రంగారెడ్డి జిల్లా నుంచి మొదటిసారిగా పైలెట్గా ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు గ్రామస్తులు స్నేహితులు హర్ష వ్యక్తం చేశారు తన కష్టానికి తగ్గ ఫలితం దక్కిందని సి రి ల్ రెడ్డి తెలిపారు చాలా సంతోషంగా ఉందని అంకితభావంతో పని చేస్తానని తెలిపారు

## ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల వేడుకలు



**శేరిలింగంపల్లి,జనవరి 17 (ప్రజాజ్యోతి):** ఆర్ ఎస్ ఎస్ 100 వసంతాల సందర్భంగా హఫీజ్‌పేట డివిజన్, హుడా కాలనీలో ఆర్ఎస్ఎస్ సేవకులు డి. రాధాకృష్ణ హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల ఆధ్వర్యంలో నిర్వహించిన బొమ్మల కొలువును రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి తిలకించారు, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో ఇలాంటి కార్యక్రమాలు అవసరమని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మూల అనిల్ గౌడ్, హఫీజ్ పేట డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్, బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్. అజిత్ సేనాపతి, నరసింహారావు, బీజేపీ నాయకులు పవన్, సురేష్ కురుమ, రాజు యాదవ్, రాంరెడ్డి , శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, పవన్ కుమార్, రామక్రిష్ణ, బీజే వైఎం నాయకులు శివ కుమార్ , వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకోల్ గ్రామంలో సీసీ రోడ్డు ను ప్రారంభించిన కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ



**మహేశ్వరం, జనవరి 17, (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో కల్వకోల్ గ్రామ కె కె బస్తీ లో సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ, మాజీ సర్పంచ్ థామస్ రెడ్డి ఆధ్వర్యంలో సీ సీ రోడ్డు ప్రారంభించడం జరిగింది. సీసీ రోడ్డు వేయడానికి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పులిమామిడి జనార్దన్ గౌడ్, వార్డు సభ్యులు తిరుమలి యాదయ్య, ఎర్ర భాను ప్రసాద్, బొజ్జం మల్లేష్ యాదవ్, బొజ్జం శ్రీనివాస్, గుడెపు కుమార్, బొజ్జం శివకుమార్ , కొండని శేఖర్ బక్కని రవి, గ్రామ పెద్దలు ఆరడి వెంకటేష్ యాదవ్, గాదె శౌరెడ్డి, పల్లెర్ల ఆరోగ్య రెడ్డి, గాదె లూర్దు రెడ్డి, పల్లెర్ల రాజప రెడ్డి, తుమ్మ ప్రశాంత్ రెడ్డి, తుమ్మఇన్న రెడ్డి, గాదె వినోద్ రెడ్డి, గాదె బాల్ రెడ్డి, పల్లెర్ల చిన్నపు రెడ్డి బక్కని అశోక్, జగన్, కృష్ణ, శంకరయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముద్దంగుల దమయంతి శృతి ఘనంగా జన్మదిన వేడుకలు





**శేరిలింగంపల్లి, జనవరి 17 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, జీహెచ్ఎంసీ లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి ముద్దంగుల తిరుపతి కుమార్తె ముద్దంగుల దమయంతి శృతి పుట్టినరోజు సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని తన స్వగృహం నందు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో మియాపూర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, అడ్వైజర్ వీరమల్ల సంగీత వీరేందర్ గౌడ్ శ్రీదేవి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఛైర్ పర్సన్ వుయ్యూరు శ్రీదేవి గౌడ్,వైస్ ఛైర్ పర్సన్ నల్ల హేమలత రెడ్డి, సభ్యులు వుయ్యూరు రాంబాబు,నల్ల సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ పుట్టినరోజు వేడుకల సందర్భంగా నిరు పేదలకు,మున్సిపల్ కార్మికులకు దుస్తులు,చీరలు పంచడం జరిగినది. మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ పుట్టినరోజు వేడుకల కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం లేబర్ సెల్ అధ్యక్షుడు మాదిరెడ్డి మోహన్ రెడ్డి,కూకట్ పల్లి 121 డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షుడు కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి,హాఫీజ్ పేట్ డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షుడు పంమేశ్వర్,ఉపాధ్యక్షులు బ్రహ్మానందం నాగరాజు. తదితరులు పాల్గొని ఆశీస్సులు, శుభాకాంక్షలు తెలిపారు.

# పేకాట రాయుల్లను పట్టుకున్న కూకట్ పల్లి పోలీసులు

### -వారి వద్ద నుండి రూ.1,22,450 రూపాయలు,13 సెల్ ఫోన్లు స్వాధీనం



**కూకట్ పల్లి, జనవరి 17 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ మూసాపేట్ డివిజన్ లో శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో గుట్టు చప్పుడు కాకుండా ఓ ఇంట్లో కొంతమంది పేకాడుతున్నారని వచ్చిన పక్కా సమాచారం మేరకు కూకట్ పల్లి ఎస్సై శ్రీనివాస్ బాబు వారి సిబ్బందితో కలిసి పేకాడుతున్న వ్యక్తులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. పేకాట రాయుళ్ల వద్ద నుండి రూ. 1,22,450 రూపాయలు, 6 సెట్లు ప్లేయింగ్ కార్డ్స్, 13 సెల్ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బిజెపిలోకి శాంతన్ గుప్తా..?



**మేడ్చల్, జనవరి 17 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ కు చెందిన యువ నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త శాంతన్ గుప్తా భారతీయ జనతా పార్టీలో చేరనున్నట్లు సమాచారం. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో చిలువేరు శాంతన్ గుప్తా కార్పొరేటర్ టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. అతి తొందరలో తెలంగాణ రాష్ట్ర బిజెపి చీఫ్ రామచంద్రరావును కలిసి భారీ ఎత్తున తన అనుచర వర్గంతో చిలువేరు శాంతన్ గుప్తా కాషాయ కండువా కప్పుకోనున్నట్లు ఆయన అనుచర వర్గం తెలిపింది. మేడ్చల్ సర్కిల్ 298 పూడూరు – కిష్టాపూర్ డివిజన్ లో జనరల్ రిజర్వేషన్ వస్తే శాంతన్ గుప్తా కార్పొరేటర్ గా పోటీ చేసేందుకు టికెట్ ఆశిస్తున్నట్లు తెలిసింది. ఇదే తరహాలో మేడ్చల్ సర్కిల్ పరిధిలోని పలువురు కార్పొరేటర్ టికెట్ ఆశిస్తున్న యువ నాయకులు బిజెపి పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది. పార్టీకి పనిచేసిన సీనియర్లను పక్కనపెట్టి బిజెపి రాష్ట్ర అధిష్టానం కొత్తగా పార్టీలోకి రానున్న వారికి ఏమాత్రం సానుకూలంగా వ్యవహరిస్తుందో వేచి చూడాలి.

# వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ఉంటారు

### పాదచారులు తప్పకుండా జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డు దాటాలి వాహనదారులకు అవగాహన సదస్సును నిర్వహించిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

**కూకట్ పల్లి, జనవరి 17 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల కెపిహెచ్బి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం ఎరైవ్-అలైవ్ కార్యక్రమాన్ని కూకట్ పల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, ట్రాఫిక్ ఎస్ఐ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలను బ్లాక్ స్పాట్ గా గుర్తించి వారు సందర్శించారు. అనంతరం రోడ్డుపై వెళ్లే వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు సిగ్నల్స్‌ను పాటిస్తూ వాహనాలు నడపాలని తెలిపారు. పాదచారులు రోడ్డు దాటేటప్పుడు సెంట్రల్ మీడియన్ దాటి రోడ్డు దాటడం వంటి క్రమశిక్షణ రాహిత్య చర్యల వల్ల ప్రమాదాలు



జరుగుతున్నాయని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోడ్డు యాక్సిడెంట్ బాధితులు కూడా పాల్గొన్నారు. అలాగే రోడ్డు ప్రయాణికులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.

# రమ్యగ్రౌండ్ సమీపంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించిన డిప్యూటీ కమిషనర్ గంగాధర్

### -రమ్యగ్రౌండ్ చుట్టూ అక్రమంగా నిర్మించిన డబ్బాలను, షెడ్లను తొలగించాలి
### -డిప్యూటీ కమిషనర్ గంగాధర్ కు వినతి పత్రం అందించిన కాలనీవాసులు



**కూకట్ పల్లి, జనవరి 17 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోగల మూడవ ఫేస్ రమ్య గ్రౌండ్ సమీపంలో జిహెచ్ఎంసి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని కూకట్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి గంగాధర్ శనివారం నిర్వహించి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ నివాసితులు అక్కడికి వచ్చి వారిని సన్మానించి రమ్య గ్రౌండ్ చుట్టూ ఆక్రమించిన డబ్బాలను, షెడ్డులను తొలగించమని వినతి పత్రాన్ని అందించారు. 3వ ఫేసు రమ్యా గ్రౌండ్ ముందు, చుట్టూ కొంతమంది ఆక్రమించి, షెడ్డులను వేసి డబ్బాలను పెట్టి వ్యాపారాలు చేసుకుంటూ ఇక్కడ నివసించే నివాసితులను, పాదచారులను, వాహన చోదకులను ఇబ్బంది పెట్టుచున్నారని, కొంతమంది షెడ్డులు, డబ్బాలను వేసి అద్దెలకు ఇచ్చుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారనీ, సొమ్ము ఒకడిది సోకు ఒకడిది అన్నట్లుగా ఉందని కాలనీవాసులు ఆయనకు వివరించారు. కావున ప్రజల ఇబ్బందులను గుర్తించి వాటిని తొలగించి ఇకమీదట ఎవ్వరు ఆక్రమించుకోకుండా తగిన చర్యలు తీసుకుని ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించమని వారికి విజ్ఞప్తి చేశారు. డిసి గంగాధర్ సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకుని ప్రజలకు పెరుగైన సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కట్టా నరసింగరావు, కొల్లా శంకర్, షేక్ సత్తార్, షేక్ మహబూబ్, రాచకొండ భాస్కర్, అరవింద రెడ్డి, సూర్యనారాయణ, జనగాం సురేష్ రెడ్డి, గోలి పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యకు పరిష్కారం చూపిన మర్పల్లి కృష్ణారెడ్డి

### -కృతజ్ఞతలు తెలిపిన 9 వ వార్డ్ ప్రజలు

**చేవెళ్ల జనవరి 17(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 9 వ వార్డు దామర గిద్దలో ప్రజల నీటి అవసరాల నిమిత్తం మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి బోర్ మోటార్‌ను పంపించి బోర్‌ను ఫ్రెష్ చేయించారు. అనంతరం శనివారం మోటార్‌ను దించి నీరు వచ్చేలా కృషి చేశారు. మాజీ జడ్పీటీసీ చొరవతో తాగునీటి ఇబ్బందులు తొలగినందుకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసి మర్పల్లి కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశం గుప్తా, ప్రభు గుప్తా, ప్రతాప్ రెడ్డి, పొట్ట దయాకర్, ఏర్పుల అంజయ్య, మాచన్‌పల్లి రాంచంద్రయ్య, బేగరి దేవదాస్, మాల నర్సిములు, బోడ రామయ్య, బేగరి ప్రభాకర్, మాచన్‌పల్లి రామస్వామి, ఏర్పుల స్వామి, తెలుగు అంజయ్య, డప్పు రాజు, పోతురాజు మల్లేష్, బోడ సామెల్, తాళ్లపల్లి కిష్టయ్య,



తెలుగు మల్లయ్య, ఏర్పుల యాదగిరి, చల్ల మల్లేష్, బేగరి ప్రభు, బోడ వెంకటేష్, బేగరి రాజు, బోడ రవి, బేగరి ఇబ్రాహేల్, బోడ మల్లేష్‌తో పాటు గ్రామ యువత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్ గ్రామంలో గొడవ కేసు నమోదు

**తలకొండపల్లి జనవరి17 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి యువకుల మధ్య వాగ్వాదం జరిగి వివాదం నెలకొంది. తలకొండపల్లి స్థానిక ఎస్ఐ ఎ.శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం రాంపూర్ గ్రామంలోని కామునికంత దగ్గర నిమ్మల జంగయ్య మరియు రాంపూర్ గ్రామానికి చెందిన రొయ్యల రమేష్,సప్పిడి శివ,చిల్కం శేఖర్,బొందకాడి మహేష్,సప్పిడి కృష్ణయ్య వ్యక్తులతో గొడవలకు దారితీసింది. విషయం తెలుసుకున్న జంగయ్య భార్య నిమ్మల లక్ష్మమ్మ వెంటనే అక్కడికి వెళ్లి చూడగా రొయ్యల రమేష్,సప్పిడి శివ,చిల్కం శేఖర్,బొందకాడి మహేష్,సప్పిడి కృష్ణయ్య అనే వ్యక్తులు జంగయ్యను చేతులతో కొడుతుండగా లక్ష్మమ్మ వెళ్లి విడిపించగా ఐదుగురు కలిసి ఆమెతో వాగ్వాదానికి దిగినట్లు ఎస్ఐ తెలిపారు. అందులో గల సప్పిడి శివ చెప్పుతో లక్ష్మమ్మను చెంపపై కొట్టినట్లు ఆయన తెలిపారు. లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు శనివారం ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు కాగా రోయ్యల రమేష్,సప్పిడి కృష్ణయ్యలను ఇద్దరిని జ్యూడిషల్ రిమాండ్ కి తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# ప్రమాదానికి నిలయంగా సర్వీస్ రోడ్డు స్పీడ్ బ్రేకర్లు

- ఔటర్ సర్వీసు రోడ్ లో ఉన్న స్పీడ్ బ్రేకర్లను వెంటనే తొలగించాలి
- ఔటర్ సర్వీస్ రోడ్ లో ఉన్న స్పీడ్ బ్రేకర్ల వద్ద లైట్లను ఏర్పాటు చేయాలి
- స్పీడ్ బ్రేకర్ల వద్ద జరుగుతున్న ప్రమాదాలపై నేషనల్ హైవే అథారిటీ దృష్టి సాదించాలి



**మహేశ్వరం, జనవరి 17,(ప్రజా జ్యోతి)** ప్రమాదానికి నిలయంగా సర్వీస్ రోడ్డు స్పీడ్ బ్రేకర్లు మారాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న తుక్కుగూడ నుండి రావిరాలకు వెళ్లే ఔటర్ సర్వీసు రోడ్ లో కొత్తగా ఈ రోడ్డులో ప్రయాణించే వాహనదారులకు తెలియక చీకట్లో స్పీడ్ బ్రేకర్లు కనిపించక స్పీడ్ గా వెళ్లడం వల్ల చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి శుక్రవారం నాడు రాత్రి చీకట్లో స్పీడ్ బ్రేకర్లు కనిపించక ఒక వాహనదారుడు ప్రమాదానికి గురయ్యాడు అతని పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. ఇలా ఔటర్ సర్వీస్ రింగ్ రోడ్ పై చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి అయినాప్పటికీ పోలీసుల కానీ అధికారులు కానీ ప్రమాదాలపై దృష్టి సాధించలేకపోతున్నారు. ముఖ్యంగా నేషనల్ హైవే అథారిటీ సంబంధించిన అధికారులు వెంటనే ప్రమాదాలపై స్పందించి సర్వీస్ రోడ్ లో ఉన్న స్పీడ్ బ్రేకర్లను తొలగించడమా లేక స్పీడ్ బ్రేకర్ల వద్ద లైట్ అని ఏర్పాటు చేయడమా ఏదో ఒకటి చేయాలని వాహనదారులు కోరుతున్నారు. ప్రమాదాలు జరుగుతున్న నేషనల్ హైవే అథారిటీ ఎందుకు పట్టించుకోవడంలేదని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే ప్రమాదాలపై నేషనల్ హైవే అథారిటీ పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు చేసి ప్రమాదలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# అమ్మ నాన్న మా దైవం వారి జ్ఞాపకార్ధంతో పెద్దలకు సన్మానం



**చౌడాపూర్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 17**: వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్ర పరిధిలోని లింగన్నపల్లి గ్రామంలో కొడగంటి బాలయ్య, అంజిలమ్మ జ్ఞాపకార్ధంగా గ్రామంలో వివిధ హెూదాలలో ఉన్న అందరిని ఘనంగా సన్మానం కొడగంటి వెంకటేష్ (కానిస్టేబుల్, తెలంగాణ ఉద్యమ కారుడు)మరియు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ ప్రభుత్వ, ప్రవేట్ జాబులు,యావత ను,గ్రామ పెద్దలను చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు శివ కుమార్,చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,తల్లిదండ్రుల అవశ్యాకతను వివరిస్తూ ప్రతి ఒకరు,తల్లిదండ్రుల గౌరవించుకోవాలి.మాత్రుమూర్తి అంటేఆమె మనకు జీవితంలోనే మొదటి గురువు,ఆదరణ,ప్రేమ,మార్గదర్శనం ఇవ్వడంలో ఆమె పాత్ర అమూల్యం.తల్లి ప్రేమ,ఆమె త్యాగం,మరియు ఆమె ఇచ్చే మార్గనిర్దేశనం మన జీవితానికి బలమైన పునాది లాంటిది.తల్లి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక గొప్ప మార్గదర్శక శక్తి,వారూ పిల్లల జీవితాల్లో ఎంతో ప్రాముఖ్యమైన పాత్ర పోషిస్తారు.వాళ్లు పిల్లలకు మార్గనిర్దేశకులు,శ్రేయోభిలాషులు,ప్రేమను,భద్రతను అందించే వారు.అందుకే తల్లిదండ్రులు అంటే తల్లి మరియు తండ్రి,వారు మనకు జన్మనిచ్చి,ప్రేమ,సంరక్షణ ,మార్గదర్శకత్వం అందించి,జీవితంలో ముందుకు నడిపించే దేవతలు వంటివారు .తల్లి ఆప్యాయత,తండ్రి ధైర్యం,విలువలను నేర్పించి,పిల్లల భవిష్యత్తు కోసం నిస్వార్ధంగా కృషి చేస్తారు,అందుకే వారిని గౌరవించి వారు మనకు ఈ ప్రపంచంలోకి రావడానికి కారణం,మనకు ప్రాణం పోసినవారు.అమ్మ పాలు,అమ్మ స్పర్శతో మొదలుకొని,వారు మనకు ఎల్లప్పుప్పుడు ప్రేమ,సాంత్వన అందిస్తారు.తండ్రి ధైర్యం,కష్టపడే తత్వం, నైతిక విలువలను నేర్పిస్తారు.తల్లి నేర్పిన త్యాగ భావం,ప్రేమను పెంపొందిస్తారు.మాతృదేవో భవ,పితృదేవో భవ (తల్లి దైవంతో సమానం,తండ్రి దైవంతో సమానం)వంటి సూక్తులు వారి గొప్పతనాన్ని తెలియజేస్తాయి.తల్లి దండ్రులు వారి కృషి,ప్రేమ వల్లే మనం మంచి వ్యక్తులుగా సమాజ సేవా కార్యక్రమాలు చేయాలి.యువత నిర్మాణం అంటే భవిష్యత్తులో నాయకులుగా మారడానికి యువతను సిద్ధం చేసే ప్రక్రియ యువత దశ అనేది ఒక నిర్మాణాత్మక యుగం, ఇది యువతను పెంచుతుంది మరియు జాతీయ అభివృద్ధికి అర్ధవంతంగా దోహదపడేలా చేస్తుంది.యువత అనేది సమాజంలో ఆశ మరియు కొత్త ప్రారంభాలకు చిహ్నం. యువత తమ ఉత్సాహం,శక్తి మరియు అభిరుచి ద్వారా సానుకూల మార్పును సృష్టించే శక్తిని కలిగి ఉంటారు.దేశ నిర్మాణంలో యువత పాత్ర అపారమైనది,ఎందుకంటే వారు కొత్త ఆలోచనలను తీసుకురాగలరు,సామాజిక దురాచారాలను సవాలు చేయగలరు మరియు సమానత్వం కోసం పనిచేయ గలరు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ శ్రీను,గ్రామ సర్పంచ్ కిష్టమ్మ,ఉపసర్పంచ్ కొడగంటి యాదమ్మ,బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు లీడర్ చంద్రకాంత్ రెడ్డి,అశ్విన్ నాయక్,గుండెపు జనార్దన్,నర్ర శేఖర్,కొడగంటి కృష్ణయ్య,అంజిలయ్య,శ్రీను గ్రామ పెద్దలు ,యువకులు,వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 13 వ వార్డులో బోరు మరమ్మత్తు

-కాలనీవాసుల నీటి సమస్య తీర్చిన మాజీ కౌన్సిలర్ తాహేర్ అలీ

**పరిగి, జనవరి 17 (ప్రజా జ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో గల ఖాన్ కాలనీ, బీసీ కాలనీలో బోరు చెడిపోవడంతో కాలనీవాసులు తీవ్ర నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ శనివారం స్వయంగా కాలనీలో పర్యటించి బోరు మరమ్మత్తు పనులను దగ్గరుండి పూర్తి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసులకు ఎల్లప్పుడూ తాను అందుబాటులో ఉండి, ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా రాబోయే వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని వార్డులో ఎటువంటి నీటి సమస్య తలెత్తకుండా ఇప్పటినుంచే ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి నిరంతరం తన వంతు ప్రయత్నం కొనసాగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. మాజీ కౌన్సిలర్ చొరవతో బోరు మరమ్మత్తు పూర్తికావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సాయిలుసార్ , శ్రీకాంత్, ఉస్మాన్ తో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## తాండూర్ పురపాలక సంఘం రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి

-చైర్మన్ పీఠం బీసీలకు కేటాయింపు




**తాండూరు జనవరి 17 ప్రజా జ్యోతి:-** తాండూర్ పురపాలక సంఘం రిజర్వేషన్ల ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. తాండూర్ పురపాలక సంఘంలో మొత్తం స్థానాలు 36 ఉండగా అందులో జనరల్ అభ్యర్థులకు 8 స్థానాలు కేటాయించగా జనరల్ మహిళాలకు 10 స్థానాలు,బిసి మహిళాలకు 7 స్థానాలు,బిసి జనరల్ అభ్యర్థులకు 8 స్థానాలు కేటాయించారు. అలాగే ఎస్ సి మహిళా 1ఎస్ సి జనరల్ కు ఒక్కటి కాగా, ఎస్ టి జనరల్ గా 1ఒక్కస్థానం కేటాయించారు. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తికవడంతో తాండూరు పుర పాలక సంఘంలో ఎన్నికల వేడి మొదలైంది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు అభ్యర్థుల ఎంపిక తో పాటు ఏ స్థానానికి ఎవరిని ఎంపిక చేయాలని దానిపై కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది.

## ల్యాబ్ టెక్నీషియన్ రవి నాయక్ కు ఘన సన్మానం



**బంట్వారం,జనవరి 17 (ప్రజాజ్యోతి):** బంట్వారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 7 ఏండ్లుగా కాంట్రాక్టు పద్ధతిన ల్యాబ్ టెక్నీషియన్ గా సమర్ధవంతంగా వీధులు నిర్వహించి, ల్యాబ్ టెక్నీషియన్ గా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన రవి నాయక్ ను శనివారం బంట్వారం మండల యువకులు శాలువ పూలమాలతో సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,,, రవి నాయక్ చేసిన సేవలు మరువలేనివని, ఉద్యోగం చేస్తున్న సమయంలో ఆయన ప్రజలకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు, ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ అమరేందర్, వార్డ్ మెంబర్ దొరేటి సుధాకర్, యువకులు మచ్చేందర్, ప్రసాద్, బల్వంత్, రూప్సన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ విట్టల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన పెర్కంపల్లి గ్రామ సర్పంచ్.ఉప సర్పంచ్.వార్డ్ మెంబర్లు



**యాలాల్ జనవరి 17 ప్రజా జ్యోతి**ఇటీవలే జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచ్. ఉప సర్పంచ్. అధికారికంగా గ్రామంలో బాధ్య తలు స్వీకరించిన తరువాత పంచాయతీ ప్రతిని ధులు ఎస్ఐ తో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశం లో నూతన సర్పంచ్. ఉప సర్పంచ్. గ్రామంలో శాంతిభద్రతలు. మంచి వాతావరణం ఉండే విధంగా పోలీసు లు సహకరించాలని నేరాలను తగ్గిం చడం,ట్రాఫిక్, పేద విద్యార్థులకు సేవ లు ప్రజల శాంతి భద్రతపై కలిసి పని చేయడానికి పోలీస్ కు మా వంతు సహాయ సహకారాలు అంది స్తామని తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్ అధికారి స్థానిక ప్రజలకు కావలసిన సేవలను సమర్థవంతంగా అందించడం, సర్పంచ్. ఉపసర్పంచ్. సరైన మార్గ దర్శకంతో గ్రామ సంక్షేమం కోసం పనిచేయాలని గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా చూసుకోవాలని పోలీస్ వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి వికారాబాద్ నియోజకవర్గ శాసనసభలు గౌరవ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పై



**మోమిన్ పెట్ 17 (ప్రజా జ్యోతి )** మాజీ శాసనసభలు మెతుకు ఆనంద్ గారు చేసిన నిరాధారమైన ఆరోపణలను వెనక్కి తీసుకొని స్పీకర్ గారికి క్షమాపణ చెప్పవలెను. సోమారపు రవి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పార్లమెంటు ఇంచార్జి ఇందిరామ్మ కమిటీ మెంబర్. గౌరవ స్పీకర్ గారు నియో జకవర్గంలోని అన్ని వర్గాల నాయకులను ప్రజలను మరియు అధికారులను సమన్వయం చేసుకొని ప్రజా పాలన కొనసాగిస్తుండు కాంగ్రెస్ ప్రభుత్వము చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చూసి బి ఆర్ ఎస్ వాళ్లు ఓర్వలేక నిరాధారమైన ఆరోపణలు స్పీకర్ గారిపై ముఖ్యమంత్రిపై చేస్తున్నరు గౌరవ ప్రసాద్ కుమార్ సార్ గారు మచ్చలేని రాజకీయ నాయకుడు మీరు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పదవుల కోసం డబ్బులు తీసుకున్నారని ఆరోపణలు ఉన్నవి మరియు దళిత బంధు స్కీములో డబ్బులు తీసుకున్నారని ఆరోపణలు ఉన్నాయి మీ పైన ఇవే కాక మీరు అధికారంలో ఉన్నప్పుడు వికారాబాద్ నియోజకవర్గం లో అన్ని మండలాలలో నీవు నీ అనుచరులతో భూమాసియాకు పాల్పడి అక్రమంగా సంపాదించింది వాస్తవము కాదా భూ సెటిల్మెంట్లు చేసింది వాస్తము కాదా వీటన్నిటికీ ప్రజలకు సమాధానం చెప్పాలి . మీరు అధికారంలో ఉన్నప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వారిని తప్ప ఎవరిని దగ్గరికి రానివ్వలేదు ఈ పేదవానికి న్యాయం చేయలేదు కాంగ్రెస్ ప్రభుత్వము ప్రభుత్వము అమలు చేస్తున్న పథకాలు చూసి ప్రజలు పంచాయతీ ఎన్నికలలో అధికార పార్టీకి చెందిన వారిని గెలిపించినారు అదేవిధంగా మున్సిపాలిటీ ఎన్నికలలో కూడా కాంగ్రెస్కు ప్రజలు పట్టం కట్టుతారు అని ఇది జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నాయకులు కడుపు మండి స్పీకర్ పై మేము మా పార్టీ వచ్చే ఎన్నికలలో గెలవలేమని నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు దీనిని కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాను •

## క్రీడలు మానసిక శారీరక దారుఢ్య వికాసానికి దోహదపడతాయి

**-దోమ మండల జేఏసీ చైర్మన్ గోవర్ధన్ ముదిరాజ్**



**దోమ జనవరి 17 ( ప్రజా జ్యోతి ) :** క్రీడలు మానసిక శారిరా దారుఢ్యా వికాసానికి ఎంతో దోహదపడతాయని దోమ మండల జేఏసీ చైర్మన్ గోవర్ధన్ ముదిరాజ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటు లో గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. అయినాపూర్ గ్రామానికి చెందిన శివ టీం ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి సద్దాం టీమ్ గెలుపొందాయి. గెలుపుకు నాంది ఓటమే అన్నారు. ఓటమిపాలైన అయినవారు దిగులు చెందరాదన్నారు. క్రీడల ద్వారా స్నేహభావం ఎంతో పెంపొందుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ రాజ్ కుమార్, మహేష్, శ్రీనివాస్ దశరత్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ రిజర్వేషన్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహణ

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 17 (ప్రజా జ్యోతి):** జిల్లాలో మున్సిపల్ రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా, 2011 జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల కేటాయింపు చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో ఉన్న మొత్తం 100 వార్డులకు రిజర్వేషన్ల ప్రక్రియను లాటరీ విధానం ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఎస్సీ, ఎస్టీ, మహిళా రిజర్వేషన్లను కేటాయించినట్లు తెలిపారు. ఎలాంటి సందేహాలకు తావు లేకుండా అందరి సమక్షంలో లాటరీ ప్రక్రియ నిర్వహించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ వారీగా రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి: కొడంగల్ మున్సిపాలిటీ -- 12 వార్డులుపరిగి మున్సిపాలిటీ -- 18 వార్డులుతాండూర్ మున్సిపాలిటీ -- 36 వార్డులువికారాబాద్ మున్సిపాలిటీ -- 34 వార్డులు

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహ్మద్, బలరాం నాయక్, వెంకటయ్య, యాదగిరి, స్థానిక సంస్థల ఎన్నికల సూపరింటెండెంట్లు ఆనందరావు, నందకుమార్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# చీమలదరి గ్రామాన్ని పరిశీలించిన గోవా సర్పంచులు

**-అభివృద్ధి పనులపై ప్రత్యేక ఆసక్తి**



**మోమిన్ పేట జనవరి 17 (ప్రజా జ్యోతి)** మోమిన్‌పేట్ మండల పరిధిలోని చీమలదరి గ్రామాన్ని పరిశీలించేందుకు గోవా రాష్ట్రానికి చెందిన సర్పంచ్‌లు శనివారం గ్రామాన్ని సందర్శించారు. గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, పారిశుధ్య కార్యక్రమాలు, త్రాగునీటి సరఫరా, రహదారులు, వీధి దీపాలు, పల్లె ప్రగతి కార్యక్రమాల అమలు తీరును వారు దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సృజన సాహిత్య, ఎంపీ ఓ యాదగిరి గోవా సర్పంచ్‌లకు గ్రామాభివృద్ధి సంబంధిత వివరాలను వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలో ఎలా అమలు చేస్తున్నామనే అంశంపై వివరించారు. ప్రజల భాగస్వామ్యంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రశంసనీయం అని గోవా సర్పంచ్‌లు అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామాలను స్వచ్ఛంగా, అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ఇలాంటి పర్యటనలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అనంతరం గోవా సర్పంచ్‌లు గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చీమలదరి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మైసమ్మ తల్లి మా ఊరు మా వాడలు చల్లంగా చూడు తల్లి

**-గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి.**

**-పాడిపంటలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు.**

**-అంగరంగ వైభవంగా బోనాల పండుగ.**

**-భక్తిశ్రద్ధలతో జాతర ఉత్సవాలు.**



**ధారూర్ జనవరి 17 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నాగసమందర్ గ్రామంలో గ్రామ ప్రజలు గ్రామ దేవత మైసమ్మ జాతరను శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. గడప గడపకు బోనాలతో తరలి వచ్చి అమ్మవారికి నైవేధ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ సర్పంచ్ కొలి వెంకటేశ్వర్. కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాన్ని చల్లంగా చుడలని పాడి పంటలు సమృద్ధిగా పండాలంటు గ్రామంలోని అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మొక్కుకున్నారు. మైసమ్మ దేవతకు గ్రామస్థులు రైతులు. వ్యాపారస్టులు మొక్కులు తీర్చుకున్నారు . పోతురాజు విన్యాసాలు. ఏర్పులమ్మ. భవిష్యవాణీ జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలచింది. నాగసముందర్ గ్రామ ప్రజలు రొండు రోజుల నుండి గ్రామంలో ఉన్న దేవతకు ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు చేశారు. ప్రతి మూడేళ్లకు ఓక సారి అమ్మవారికి జాతర చేయనున్నట్లు గ్రామ పెద్దలు తెలియచేశారు. గ్రామ ప్రజలతో పాటు వివిధ గ్రామాల ప్రజలు గ్రామ దేవత జాతరల్లో పెద్ద ఎత్తున పాల్గోన్నారు. తిరిగి 3 సంవత్సరాలు పూర్తి కాగానే మళ్లీ బోనాల పండుగ నిర్వహిస్తామని గ్రామానికి చెందిన మాదారి యాదప్ప. వడ్డే ఎల్లప్ప. చాకాలి శ్రీశైలం. కుమ్మరి విరప్ప. సాలె సాయిలు. బండారి రాములు. బాధ్యతలు తీసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొలి వెంకటేశ్వర్. మైసమ్మ గుడి కమిటీ సభ్యులు మధారి యాదప్ప. వడ్డే ఎల్లప్ప. గొల్ల కనకప్ప. కుమ్మరి రవీ వార్డు మెంబర్ లు గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## మద్యం మత్తులో కుటుంబ కలహాలు చివరకు కత్తితో నరుకునేవరకు దారితీసింది

**- తాగుడు బానిసైన వ్యక్తి చివరకు ఎక్కడికో దారితీసెను.**

**- తుది శ్వాసతో కొట్టుమిట్టాడుతున్న బాధితుడు.**



**కోటపల్లి,జనవరి 17(ప్రజా జ్యోతి):** కోటపల్లి మండల పరిధిలోని ఎన్నారం గ్రామానికి చెందిన బంటు శ్రీనివాస్ తండ్రి చిన్న నరసింహులు వాళ్ళు మొత్తం ముగ్గురు అన్నదమ్ములు శ్రీశైలం శ్రీకాంత్ మరియు శ్రీనివాస్ పెద్దవాడు అయినా శ్రీశైలం వికారాబాద్ లో ఉంటూ సెంట్రింగ్ వర్క్ చేసుకుంటున్నాడు శ్రీకాంత్ , శ్రీనివాస్ వాళ్ళ అమ్మతోపాటు ఎన్నారం గ్రామంలో ఉంటూ కూలి పని చేసుకుంటూ ఉంటున్నారు అయితే శ్రీకాంత్ తరచూ మద్యం తాగి వచ్చి తమ అమ్మ అంజమ్మ , తమ్ముడు శ్రీనివాస్ లతో గొడవ పెట్టుకునేవాడు శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో ఎప్పటిలాగే మద్యం తాగి వచ్చి తల్లి , తమ్ముడు తో గొడవ పెట్టుకోవడంతో తమ్ముడు శ్రీనివాస్ అన్న శ్రీకాంత్ మీద కోపం పెంచుకొని వీడు చనిపోతే గాని ఈ సమస్య తీరదని కోపంతో ఇంట్లో గల కమ్మ కత్తి తీసుకొని పిచ్చకుంట్ల నర్సింలు ఇంటి ముందల ఉన్న తన అన్న శ్రీకాంత్ ను కమ్మ కత్తితో ఒకసారి నరకగా కింద పడిపోవడంతో లాక్కుంటూ తన ఇంటి వరకు సిసి రోడ్ మీద లాకొచ్చి తన ఇంటి వద్ద మరల మూడుసార్లు కమ్మ కత్తితో ముఖంపై దాడి చేసి చంపాలని ప్రయత్నించినాడు దీనిపై బొగ్గుల నర్సింలు ఫిర్యాదు మేరకు ఫిర్యాదు మేరకు కోటిపల్లి ఎస్సై శైలజ కేసు నమోదు చేసి బంటు శ్రీనివాస్ ను రిమాండ్కు పంపడం జరిగింది.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు వ్యాసరసన పోటీలు



**బంట్వారం,జనవరి 17 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు శనివారం ఎస్ఐ విమల ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ అనే అంశం పైన విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు, ఈ వ్యాసరచన పోటీలలో పాఠశాల విద్యార్థులు ఉత్సవంగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యాసం చనలలో వ్యక్తపరిచారు, ఈ సందర్భంగా ఎస్ఐ విమల మాట్లాడుతూ,,,, ఈ పోటీలో పాల్గొ న్న విద్యార్థులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి బహుమతులు అందజేయడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బ్యాలా, ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## మోమిన్ పేట్ మండలం దుర్గం చెర్వు గ్రామంలో





**మోమిన్పేట్ జనవరి 17 ప్రజా జ్యోతి** డీసీల్ సిజెన్ 1 లో నెఱఅస్త్ర ం-ఖతీం మరియు భీమ్ 11 టీం కు స్పాన్సర్ ాఖ అ అధినేత అ-రవింద్ కుమార్ గారిని సన్మానం చేసిన వెల్ చల్ దుర్గం చెర్వు మాజీ ఎంపీటీసీ కుశల్ కూమర్ గారు రెండు టీం సభ్యులు, మోమిన్ పేట్ మండలం ఎతీం పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సహేందర్. మహేందర్ ప్రవీణ్ దిలీప్ కిషోర్ అరుణ్ రమేష్ దినాకర్ నరేందర్ శాంతి బాబేష్ అంజి గోపి విష్ణు ఇమ్మ నర్సిములు నాని శ్రీకాంత్ ప్రవీణ్ బబ్లు నాని ప్రశాంత్ రాకేష్ మోహన్

# పరిగి మున్సిపాలిటీ రిజర్వేషన్ల ఖరారు

## 18 వార్డులకు కేటాయింపులు -- బీసీ మహిళకు చైర్మన్ పదవి




**పరిగి, జనవరి 17 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపాలిటీకి సంబంధించి వార్డుల రిజర్వేషన్ల షెడ్యూల్‌ను అధికారులు ప్రకటించారు. మొత్తం 18 వార్డులు ఉన్న పరిగి మున్సిపాలిటీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్, అన్‌రిజర్వ్ కేటగిరీలకు కేటాయింపులు ఖరారయ్యాయి. అలాగే ఈసారి మున్సిపల్ చైర్మన్ పదవి బీసీ మహిళకు రిజర్వ్ కావడం గమనార్హం. ఎస్టీ కేటగిరీకి 1 వార్డు కేటాయించగా, వార్డు నంబర్ 3 ఎస్టీ జనరల్‌కు రిజర్వ్ చేయబడింది. ఎస్సీ కేటగిరీకి 2 వార్డులు కేటాయించగా, వార్డు నంబర్ 9 ఎస్సీ మహిళకు, వార్డు నంబర్ 10 ఎస్సీ జనరల్‌కు రిజర్వ్ చేశారు. బీసీ కేటగిరీకి మొత్తం 6 వార్డులు కేటాయించారు. బీసీ మహిళలకు వార్డు నంబర్లు 1, 13, 14 బీసీ జనరల్‌కు వార్డు నంబర్లు 2, 15, 18 జనరల్ మహిళలకు 5 వార్డులు కేటాయించగా, వార్డు నంబర్లు 5, 7, 8, 16, 17 జనరల్ మహిళలకు రిజర్వ్ అయ్యాయి. అన్‌రిజర్వ్ (సాధారణ) వార్డులు 4గా నిర్ణయించారు. వార్డు నంబర్లు 4, 6, 11, 12 అన్‌రిజర్వ్‌గా ప్రకటించారు. ఈ రిజర్వేషన్లతో పరిగి మున్సిపాలిటీలో రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ముఖ్యంగా బీసీ మహిళకు చైర్మన్ పదవి రావడంతో ఆ వర్గంలో పోటీ మరింత ఉత్కంఠగా మారనుందని స్థానిక నేతలు మాట్లాడుకుంటున్నారు.

# కొత్తపల్లి గ్రామంలో ప్రశాంతంగా ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

## మొదటి బహుమతిగా టైగర్ టీం రెండవ బహుమతిగా ఈగల్ టీం విజయం సాధించారు



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి)** జనవరి 16 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లిలో సంక్రాంతి పండగ సందర్భంలో సీజన్ (6) క్రికెట్ టోర్నమెంట్ నూతన సర్పంచ్ జంబుల రజిత నర్సింలు,ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల నుండి నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటులో 6 పై మొదటి విన్నర్ గా (టైగర్) టీం 11000/-వేల రూపాయలు విజయం సాధించారు.రెండవ విన్నర్ గా (ఈగల్) టీం 5000/- వేల రూపాయలు విజయం సాధించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ. ఈ పోటీలు స్థానిక క్రీడాభివృద్ధికి,యువతలో క్రికెట్ పై ఆసక్తిని పెంచడానికి దోహదపడతాయి. క్రీడల్లో గెలుపోటములు సహజమని,గెలుపుతో పొంగిపోకుండా,ఓ మితో కుంగిపోకుండా పోటీతత్వం అలవర్చుకోవాలని అన్నారు. అలాగే క్రీడాకారులకు మొదటి బహుమతిగా మాజీ సర్పంచ్ నీరజ వీర సింహారెడ్డి 11000/-వేల రూపాయలు క్రీడాకారులకు అండగా నిలిచారు. రెండవ బహుమతిగా కొత్తపల్లి గ్రామ మత్స్యకారుల సంఘం 5000/- వేల రూపాయలు క్రీడాకారులకు అండగా నిలిచారు. క్రికెట్ టోర్నమెంటులో మొదటి బహుమతి సాధించినందుకు టైగర్ టీం కు ఇప్పపల్లి కేశవులు బోనస్ గా 1000/- రూపాయలు చాకచక్కంగా ఆడినందుకు బోనస్ అందజేయడం జరిగింది. క్రీడాకారులకు జేర్సీ స్పాన్సర్ గా గ్రామ పెద్దలు బౌంద్రి బ్లాస్టర్స్ టీంకు గ్రామ స్థాని క సర్పంచ్ జంబల రజిత నర్సింలు, ఈగల్ టీం కు జోగు శ్రీనయ్య, టైగర్ టీంకు రాజు, స్ట్రైకర్ టింకు ఉపసర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్, ఛాలెంజర్ టీం కు నంచర్ల హనుమంతు, ఫాల్కన్ టీంకు కటికే యాదిలాల్, చెన్నయ్య క్రీడాకారులకు మొదటి రెండవ బహుమతులుగా మెమోరండం క్రీడాకారులకు పంతుల మహేందర్ రెడ్డి అన్ని విధాలుగా స్పాన్సర్ చేయడం జరిగింది. అలాగే కన్మన్ కాల్వ టెంట్ హౌస్ బాలరాజ్ క్రీడాకారులకు భోజనాలు, త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంబుల రజిత నర్సింలు, ఉపసర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాసులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎడ్ల మన్యం, చౌడాపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పెంటల చెన్నయ్య, మచ్చ కారుల సంఘం అధ్యక్షుడు జంబల అనంతయ్య, పల్లె ముని హనుమంతు, పంతుల మహేందర్ రెడ్డి, వార్డ్ మెంబర్ కటికే యాది లాల్, కామారం శీను, సన్నల రామచందర్, కరోబార్ పల్లె ముని లక్ష్మణ్, గాడి గోపాల్, గ్రామ పెద్దలు కర్నే రామయ్య, బచ్చి రాములు, పాండు గ్రామ క్రీడాకారులు యువజన సంఘాల నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# రూ.5 కోట్లతో ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల ప్రారంభం



**పరిగి, జనవరి 16 (ప్రజా జ్యోతి):** పరిగి మున్సిపాలిటీ పరిధిలోని తుంకుల్ గడ్డలో రూ. 5 కోట్ల వ్యయంతో నిర్మించిన ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల భవనాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీఆర్ఆర్ మాట్లాడుతూ, గిరిజన బాలికలకు నాణ్యమైన విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో బాలికల విద్యకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గిరిజన బాలికలు విద్యలో వెనుకబడకుండా ఉండేందుకు వసతి గృహాలు, పాఠశాల భవనాలు, మౌలిక వసతులు, నాణ్యమైన భోజనం, పాఠ్యసామగ్రి వంటి సదుపాయాలను ప్రభుత్వం విస్తృతంగా కల్పిస్తోందన్నారు. నూతనంగా ప్రారంభించిన ఈ పాఠశాల భవనం ద్వారా విద్యార్థినులకు మెరుగైన వాతావరణంలో చదువుకునే అవకాశం లభిస్తుందని చెప్పారు. ట్రైబల్ వెల్ఫేర్ విద్యా సంస్థల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ గిరిజన విద్యార్థినుల భవిష్యత్తును బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు. బాలికలు చదువులో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు, స్థానికులు పాల్గొన్నారు. అనంతరం పరిగి మున్సిపల్ పరిధిలోని రుక్కుంపల్లి గ్రామంలో రూ. 13 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును, ఫైర్ స్టేషన్ వద్ద మున్నూరు కాపు స్మశాన వాటికలో నూతన బోర్‌ను ప్రారంభించారు. అలాగే నజీరాబాద్‌లో రూ. 5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును కూడా ఎమ్మెల్యే టీఆర్ఆర్ ప్రారంభించారు.